23 నుంచి పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, ఆగస్టు 12 : టీయూ పరిధిలోని బీపీఎడ్ 2, 4వ సెమిస్టర్ రెగ్యులర్‌తోపాటు 1, 2, 3, 4వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారిణి ఆచార్య అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎడ్ 4వ సెమిస్టర్ రెగ్యులర్‌తో పాటు 1, 2, 3, 4వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ మొదటి విడుత పరీక్షలు ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 4 వరకు, రెండో విడుత పరీక్షలు సెప్టెంబర్ 5 నుంచి 13 వరకు జరుగుతాయని తెలిపారు.

కళాశాలలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి, ఆగస్టు 12 : కోటగిరి తెలంగాణ మైనార్టీ బాలుర కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లభర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహ్మద్ మొబీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ (ఇంగ్లిష్ మీడియం)లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మైనార్టీ కేటగిరీ-37 సీట్లు, ఓపెన్ కేటగిరీ -2, ఎస్సీ- 1 సీటు ఖాళీగా ఉన్నాయని, అర్హులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బ్యాంకు మేనేజర్‌కు 14 వరకు రిమాండ్

వినాయక్‌నగర్, ఆగస్టు 12 : జిల్లాకేంద్రంలోని పెద్దబజార్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్‌కుమార్ ఖాతాదారుల డబ్బులను కాజేసిన విషయం తెలిసిందే. ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు విచారణ కోసం కోర్టు.. నిందితుడిని పోలీసులకు అప్పగించగా.. విచారణ చేపట్టారు. విచారణ ముగియడంతో నగర సీఐ నరహరి ఆధ్వర్యంలో నిందితుడు అజయ్‌కుమార్‌ను సోమవారం నిజామాబాద్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ (మొబైల్ కోర్టు) చైతన్య ఎదుట హాజరుపర్చారు. నిందితుడికి ఈ నెల 14 వరకు రిమాండ్‌కు తరలించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఉచిత వైద్య శిబిరం

ఖిలీల్‌వాడి, ఆగస్టు 12 : నగరంలోని దుబ్బ-విద్యానగర్ కాలనీలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల – నిజామాబాద్ ఆధ్వర్యంలోవృద్ధాప్య వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళికాశ్రీధర్ ప్రారంభించారు. వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. వైద్యులు నారాయణరావు, ప్రేమలత, వందనారెడ్డి, పురుషోత్తం, వరలక్ష్మి, నీరజ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ కళాశాలలో సెమినార్

సెమినార్‌లో పాల్గొన్న అధ్యాపకులు వైద్యులు, విద్యార్థులు

ఖిలీల్‌వాడి, ఆగస్టు 12 : జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ జూనియర్, వొకేషనల్ కళాశాలల్లో ఇన్నోవేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషనల్ యాక్టివిటీ అంశంపై ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ విద్యార్థులకు సెమినార్‌ను సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ శ్రీశైలం హాజరై వైద్యరంగంలో కోర్సులు, అవకాశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.స్వాతి.. పారామెడికల్ కోర్సుల్లో అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత డాక్టర్ మారయ్యగౌడ్, ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Mukkapati Naveen Kumar** S/o Mukkapati Venkateshwar Rao, Aged 46 Yrs, Occ:Business, R/o H.No.2-35/2, Dharmaram (B) Village, Dichpally (M), Nizamabad (Dist) 503230 (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Tin Shed Roofed House with Open place bearing G.P.No.2-35/2, vide Assessment No.298, **admeasuring total area 214.05 Sq.Yds or 178.96 Sq.Mtrs out of which Tin Shed Roofed Plinth Area 354.00 Sq.fts** situated Dharmaram (B) Village H/o Bardipur Village, Dichpally Mandal, Nizamabad District, within the limits of Dharmaram(B) Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad rural and Regn.Dist Nizamabad

Bounded by: North:: 10'-0" wide Common Lane **South ::** Open place of M.Subba Rao **East::** Tin shed house vendor Sold Mukkapati Madhusudhan, **West ::** GP Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Vadla Sampath Kumar** S/o Vadla Ramulu Age 26 Yrs, Occ: Business, R/o H.No.1-58/2, Jakora (V) Varni (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Vadla Hemalatha** (Co-Borrower / Property holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.14, comprised under Sy No.248/7e /1/1/1 admeasuring 1500.00 Sq.fts equal to 166.66 Sq.Yds situated at Satyanarayanapuram Village of Varni Mandal, Nizamabad district, within the limits of Gram Panchayat Satyanarayanapuram, under the jurisdiction of Regn.Sub Dist Bodhan and Regn.Dist Nizamabad.

Bounded by : North :: 30' Wide Road **South ::** Plot No.10, **East ::** Plot No.15 **West ::** Plot No.13 & 12

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★మహేశ్వరంలో ప్లాట్లు..., నేడు తక్కువ ధరలో..., రేపు కోట్లలో... మరో న్యూయార్క్, ఫోర్త్ సిటీ, 100-250-300 గజాల ప్లాట్లు. Cont: 8008091512.

NT-332620

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నగరంలో భారీ తిరంగా ర్యాలీ

తిరంగా ర్యాలీలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, నాయకులు, కార్యకర్తలు, యువకులు

వినాయక్‌నగర్/నందిపేట్/నవీపేట, ఆగస్టు 12: జిల్లాకేంద్రంలో జాతీయత, దేశభక్తి, ఐక్యతను చాటేలా బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీని సోమవారం నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, దేవాలయాలపై జరుగుతున్న మారణకాండకు నిరసనగా, బంగ్లాదేశ్‌లోని హిందువులకు మద్దతుగా నగరంలోని గాంధీచౌక్ నుంచి చేపట్టిన ర్యాలీ ధర్నాచౌక్ వరకు కొనసాగింది. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలు, యువతతో జాతీయజెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ధర్నా చౌక్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో వెయ్యి మంది యువకులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఈనెల 14న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. నవీపేట మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షుడు పిల్లి శ్రీకాంత్ అధ్వర్యంలో విద్యార్థులు హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.

నేడు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నేడు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు (మంగళవారం) జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు న్యాల్‌కల్ రోడు చౌరస్తా నుంచి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగుతుందని, యువత ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వివిధ సంఘాల నాయకులు కోరారు.

నందిపేట్ మండల కేంద్రంలో విద్యార్థుల ర్యాలీ..

నవీపేటలో ..

మోదీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం

మోస్రా (చందూర్), ఆగస్టు 12 : మోస్రాలో మాదిగ దండోరా సభ్యులు ప్రధాన మంత్రి మోదీ, మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దండోరా సభ్యులు కర్రల సాయిలు, గంగారాం, నాగరాజు, మారయ్య, శ్రీనివాస్, శంకర్, సాయిలు, రమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అందజేత

వినాయక్‌నగర్/ రుద్రూర్, ఆగస్టు 12 : రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకొని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి పోలీసులు బాధితులకు సోమవారం అందజేశారు. రూరల్ పీఎస్‌లో సౌత్ రూరల్ సీఐ సురేశ్ కుమార్ 8 మంది బాధితులకు ఫోన్లను అందజేశారు. రుద్రూర్ మండలంలోని సులేమాన్‌నగర్‌కు చెందిన సీతాబాయి ఫోన్‌ను పోగొట్టుకోగా.. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అప్పారావు అందజేశారు.

అక్రమ ఇసుక డంపులు సీజ్

పొతంగల్, ఆగస్టు 12 : మండలంలోని మంజీర రెండవ బ్రిడ్జి సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. పక్కా సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం సుమారు 18 ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. సీజ్ చేసిన ఇసుక డంపులకు నేడు (మంగళవారం) తహసీల్ కార్యాలయంలో వేలం వేయనున్నామని, పాల్గొనేవారు రూ. 5 వేలు డిపాజిట్ చేసి పాల్గొనాలని తహసీల్దార్ తెలిపారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

సుభాష్‌నగర్/ ఖిలీల్‌వాడి/ రుద్రూర్, ఆగస్టు 12 : ఆగస్టు 12 : గ్రంథాలయాల పితామహుడు ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా గ్రంథాలయ దినోత్సవాన్ని జిల్లాకేంద్ర గ్రంథాలయంలో, ప్రాంతీయ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రుద్రూర్‌లోని ఆహారశాస్త్ర సాంకేతిక కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కల్పన పుస్తక పఠనం, దాని వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐడీసీఎంఎస్ చైర్మన్‌కు సన్మానం

ఖిలీల్‌వాడి/ డిచ్‌పల్లి, ఆగస్టు 12 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఐడీసీఎంఎస్ చైర్మన్‌గా నియమితులైన తారాచంద్‌నాయక్‌ను డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డితోపాటు పలువురు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్, రవి, రాజేశ్వర్, రవికుమార్, గంగాధర్, బాలగంగాధర్ పాల్గొన్నారు. రాష్ట్ర యూనివర్సిటీ గిరిజన శక్తి విద్యార్థి సంఘం శ్రీనునాయక్ ఆధ్వర్యంలో తారాచంద్‌నాయక్‌ను సన్మానించారు. సాగర్‌నాయక్, చందర్, లక్ష్మణ్, మోహన్, శ్రీకాంత్, రతన్ పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

కంఠేశ్వర్, ఆగస్టు 12 : 2024-26 సంవత్సరానికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన నాగమణి జిల్లా కేంద్రంలో డీఈవో దుర్గాప్రసాద్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. క్రీడా పోటీల నిర్వహణపై ఆమెకు డీఈవో పలు సూచనలు చేశారు.

లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ప్రయత్నించాలి

మోస్రా (చందూర్), ఆగస్టు 12 : విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని, పట్టుదలతో ప్రయత్నించాలని సీఐ జయేశ్ సూచించారు. మోస్రా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం సందర్శించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్‌నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎస్సై కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న తారకం బెస్ట్ లైబ్రేరియన్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. – సుభాష్‌నగర్, ఆగస్టు 12

వృద్ధురాలి మెడలో నుంచి గొలుసు చోరీ

- **నిందితురాలిని కోసం సీసీ ఫుటేజీల పరిశీలన**

వినాయక్‌నగర్, ఆగస్టు 12 : ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని టార్గెట్ చేసిన మహిళా దొంగ.. ఆమె మెడలో నుంచి బంగారు గొలుసును తెంచుకొని పారిపోయింది. రూరల్ ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. కంఠేశ్వర్‌లోని విద్యుత్‌నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో ముత్యాల సరోజ ఉంటున్నది. ఆదివారం రాత్రి వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించి ఓ మహిళ.. వృద్ధురాలి ముఖంపై టవాల్‌ను కప్పి నాలుగు తులాల బంగారు గొలుసును లాగింది. చైను ముందుభాగాన్ని వృద్ధురాలు పట్టుకోగా .. మిగతా సగభాగం సదరు మహిళ చేతికి రావడంతో అక్కడి నుంచి పరారైంది. వృద్ధురాలు సోమవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలితో మాట్లాడి వివరాలను సేకరించారు. నిందితురాలిని పట్టుకునేందుకు ఆ ఏరియాలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.

పొలాలకు వెళ్లే రోడ్డు ధ్వంసం

- **సొంత డబ్బులతో మట్టి రోడ్డు వేసుకున్న రైతులు**

తాము వేసుకున్న మట్టిరోడ్డు వద్ద రైతులు

ధర్పల్లి, ఆగస్టు 12 : మండలంలోని వాడి గ్రామం నుంచి రాగెట్ల భూముల వ్యవసాయ పొలాలకు వెళ్లే దారి అధ్వానంగా తయారైంది. పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో విసిగిపోయిన రైతులు తమ సొంత డబ్బులు సుమారు లక్షన్నర రూపాయలతో కిలోమీటర్ మేర మొరంతో రోడ్డు వేసుకున్నారు. ఇందుకు సుమారు 250 ట్రిప్పుల మొరం పట్టిందని రైతులు తెలిపారు. మట్టి రోడ్డు వర్షాలకు దెబ్బతినే అవకాశం ఉందని, సీసీ రోడ్డును నిర్మించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు రోండ్ల రవి, నర్సారెడ్డి, దండు నర్సయ్య, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలి

- **రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచన**

సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి, ఆగస్టు 12 : ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. మండలంలోని మానవతాసదన్‌లో గ్రామపంచాయతీ కార్యదర్శులతో అధికారులు సోమవారం సమావేశం ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో సానిటేషన్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, తాగునీరు ప్రతి ఇంటికీ అందేలా చూడాలని సూచించారు. ఇంటి, నల్లా పన్నుల వసూళ్లకు కృషిచేయాలన్నారు. సమావేశంలో డీపీవో, డీఎల్పీవో, ఏడు మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **సమగ్రశిక్షా ఉద్యోగులకు నివాళి -** డిచ్‌పల్లి, ఆగస్టు 12 : విధులు నిర్వర్తిస్తూ మృతిచెందిన సమగ్రశిక్షా ఉద్యోగులకు మండల సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలతో పనిచేయడం, పని ఒత్తిడి తదితర సమస్యలతో 10 ఏండ్లలో సుమారు 200 మంది సమగ్రశిక్షా ఉద్యోగులు మరణించారని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే సమ్మెకు పిలుపునిస్తామని తెలిపారు.
- **క్రీడాదుస్తుల అందజేత -** జక్రాన్‌పల్లి, ఆగస్టు 12 : మండలంలోని తొర్లికొండ పాఠశాలలో బీజేవైఎం మండల అధ్యక్షుడు, పాఠశాల పూర్వ విద్యార్థి బొజ్జ సంజీవ్‌గౌడ్ విద్యార్థులకు క్రీడాదుస్తులు, సాఫ్టబాల్ మెటీరియల్‌ను సోమవారం వితరణ చేశారు. చింతలూర్ ప్రాథమిక పాఠశాలకు జక్రాన్‌పల్లికి చెందిన కనిష్క బుక్‌స్టాల్ యజమాని, పాఠశాల హెచ్ఎం కాలగడ్డ రఘు విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ చేశారు. దాతలను ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.
- **డిగ్రీ, పీజీలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం-** ఖిలీల్‌వాడి, ఆగస్టు 12 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జీజీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ రజిత తెలిపారు. జిల్లాకేంద్రంలోని జీజీ కళాశాలలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, పీజీలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సి, ఎంఎల్ఐఎస్‌సీ, బీఎల్ఐసీ, డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
- **మొక్కలు నాటించి సంరక్షించాలి-** మోర్తాడ్, ఆగస్టు12: నర్సరీల్లో పెంచిన మొక్కలను ఖాళీ ప్రదేశాల్లో నాటించి, సంరక్షించేలా చూడాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ సూచించారు. కమ్మర్‌పల్లి మండల ఉప్లూర్ గ్రామంలో సోమవారం నర్సరీని, బృహత్ ప్రకృతి వనాన్ని ఆయన పరిశీలించారు. నర్సరీలో పెంచిన మొక్కలన్నింటినీ నాటించాలన్నారు. బృహత్ ప్రకృతి వనంలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని చెప్పారు.
- **మాక్లూర్ ఎంపీడీవోగా సతీశ్-** మాక్లూర్, ఆగస్టు12: స్థానిక ఎంపీడీవోగా రెండేండ్లపాటు విధులు నిర్వహించిన జైక్రాంతి బదిలీపై జక్రాన్‌పల్లి వెళ్లారు. జక్రాన్‌పల్లి ఎంపీడీవోగా పనిచేస్తున్న సతీశ్ ఇక్కడికి ఎంపీడీవోగా బదిలీపై సోమవారం వచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నరేశ్, టైపిస్టు విష్ణు బదిలీపై వెళ్లారు.
- **నేడు వేల్పూర్ బంద్-** వేల్పూర్, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా మంగళవారం భజరంగ్‌దళ్ మండల కేంద్రంలో బంద్‌కు పిలుపునిచ్చింది. సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు భజరంగ్‌దళ్, వివిధ యువజన సంఘాల సభ్యులు తెలిపారు.
- **గర్భగుడి ద్వారాల ప్రతిష్ఠాపన-** రెంజల్, ఆగస్టు 12: మండలంలోని కందకుర్తిలో నిర్మాణంలో ఉన్న స్కందమాత ఆలయ గర్భగుడి ద్వారాలకు అయోధ్య పరమేశ్వర్‌స్వామి దాస్ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న స్కందమాత, విఠలేశ్వరుడు, కేశవ మూర్తి గర్భగుడిలో పూజలు నిర్వహించారు. హర్గే ఆనంద్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎంపీ మల్లు రవిని నిజామాబాద్ జిల్లా మాలమహానాడు నాయకులు సోమవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈవిషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని కోరారు. మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, నగర మాల సంఘం అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్, నాయకుడు బంగారు సాయిలు పాల్గొన్నారు. –సారంగాపూర్, ఆగస్టు 12

ట్రాన్స్‌ఫార్మర్లలో ఆయిల్ చోరీ

నవీపేట, ఆగస్టు 11: నాగేపూర్, నవీపేట గ్రామాల్లో ఆదివారం రాత్రి రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని ఆయిల్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. నవీపేట ట్రాన్స్‌కో లైన్‌మెన్ కృష్ణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని 300 లీటర్ల ఆయిల్ ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. లైన్‌మెన్ ఫిర్యాదు మేరకు పంచనామా చేసినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాక్లూర్, ఆగస్టు 12: మండలంలోని కల్లెడిలో హోవార్డు పార్కు హైస్కూల్‌లో సోమవారం తపాలా పొదుపు ఖాతా, తపాలాశాఖలో మొదలైన పథకాలు, ఇన్సూరెన్స్ పాలసీలపై పోస్టల్ ఏఎస్పీ సురేఖ అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని, వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన దేశ వ్యక్తులకు లేఖలు రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీపీఎం అరుణ సెక్రటరీ ప్రవీణ్, హెచ్ఎం సాయి, కరస్పాండెంట్ పృథ్వీ, గ్రామస్తులు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

మోర్తాడ్‌లో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

మోర్తాడ్/భీమ్‌గల్/శక్కర్‌నగర్, ఆగస్టు12: తమ సమస్యలను పరిష్కరించాలని లేదంటే సమ్మె ప్రారంభిస్తామని మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాలకు చెందిన సమగ్రశిక్ష పథకంలో భాగంగా పనిచేస్తున్న ఉద్యోగులు హెచ్చరించారు. మోర్తాడ్, ఏర్గట్ల మండలాలకు చెందిన సమగ్రశిక్ష ఉద్యోగులు మోర్తాడ్ ఎంఆర్‌సీ వద్ద, కమ్మర్‌పల్లి ఉద్యోగులు కమ్మర్‌పల్లి కేజీబీవీ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. సమగ్రశిక్ష పథకంలో పనిచేస్తూ ఇప్పటి వరకు మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగామణి, మండల అధ్యక్షుడు ప్రవీణ్, నవీన్, సాయిరాం, శ్రావణ్, పరిమళ, వినీత, సురేశ్, రాము, మధుశేఖర్, గంగాప్రసాద్, పండరి, మహేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్‌లో సమగ్రశిక్షా మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కమిటీ జిల్లా అధ్యక్షుడు డప్పు దిలీప్, జేఏసీ ప్రధాన సలహాదారుడు నరేందర్, మండల అధ్యక్షుడు డి.నరేశ్, ప్రధాన కార్యదర్శి వి.రవిబాబు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు ఎడ్ల బాలరాజు, ఐఈఆర్‌పీ కిషన్, జలందర్ పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని మండల విద్యావనరుల భవనం ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఆ సంఘం నిజామాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మండల అధ్యక్షుడు బాబు, బోధన్ డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్ అలీ మాట్లాడారు. నాగేశ్, మానస, అరవింద్, లత, ఇమాం పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారిస్తాం

- **పట్టణ సమస్యల పరిష్కారానికి చర్యలు**
- **బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి**

బోధన్, ఆగష్టు 12: గ్రామాలు, పట్టణంలో కుక్కల బెడదను నివారిస్తామని, పట్టణంలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన మున్సిపల్ కార్యాలయంలో ముందుగా మున్స